ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ  వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

29.04.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. అన్ని రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్ షా చెప్పినట్లు మార్ఫింగ్ చేసిన వీడియోపై ఢిల్లీ పోలీసులు రాష్ట్ర కాంగ్రెస్ కు నోటీసులు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లుండి తమ ముందు హాజరు కావాలని ఢిల్లీ పోలీసులు ఆ నోటీసులో పేర్కొన్నారు.
2. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్ఫింగ్ వీడియోను వైరల్ చేసి కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు.
3. 17వ లోక్ సభ ఎన్నికలకు రాష్ట్రంలో నామినేషన్ల గడువు ఈరోజుతో ముగిసింది.
4. దేశాభివృద్ధికి తమ పార్టీ కట్టుబడి వుందని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు.

**DELHI POLICE:**

రిజర్వేషన్లు రద్దు చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించినట్లు సృష్టించిన మార్ఫింగ్ వీడియో కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి నోటీసులు జారీ చేశారు. అన్ని రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్ షా చెప్పినట్లు ఆ వీడియోను దురుద్దేశ్యంతో రూపొందించారని పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి ఢిల్లీ పోలీసుల బృందం హైదరాబాద్ గాంధి బవన్ కు చేరుకుని పార్టీకి నోటీసులు జారీ చేసింది. అంతకుముందు బిజెపి ఐటి విభాగం అధిపతి అమిత్ మాల్వియా మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ పార్టీ హింసను ప్రేరేపించే దురుద్దేశ్య పూర్వక మార్ఫింగ్ వీడియోను వైరల్ చేసిందని చెప్పారు. దీంతో పోలీసులకు 2 ఫిర్యాధులు అందాయి. ఇందులో ఒకటి బిజెపి పార్టీ నుంచి, రెండవది హోం మంత్రిత్వ శాఖ నుంచి నిన్న అందాయి. దరిమిలా ఢిల్లీ పోలీసులు ప్రత్యేక సైబర్ విభాగం FIR

నమోదు చేసింది. ఫేస్ బుక్, ట్విట్టర్ లో అమిత్ షా కు విరుద్దంగా వీడియోలను వైరలు చేసినట్లు ఆ పిర్యాధులో పేర్కొన్నారు.

**SHANKAR**

ADD DELHI POLICE:

కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్ఫింగ్ వీడియోను సామాజిక మాధ్యమంలో వైరల్ చేసిన కేసుకు సంబంధించి ఎల్లుండి తమ ముందు హాజరవ్వాలని ఢిల్లీ పోలీసులు పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటిసులిచ్చారు. ఎక్స్ సామాజిక మాధ్యమంలో ఈ వీడియోను పోస్ట్ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ఐదుగురికి పోలీసులు నోటిసులిచ్చారు. రేవంత్ రెడ్డి తన మొబైల్ తో సహా హాజరుకావాలని కోరారు.

SDP

**JOININGS:**

పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత , మాజీ మంత్రి ఐ.పెద్దిరెడ్డి , తదితరులు ఈరోజు హైదరాబాద్‌లో కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి , బీజేపీ సీనియర్ నేత , కేంద్ర మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రమంత్రి అమిత్ షా వీడియోలను మార్ఫింగ్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్ని, రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బిసిల రిజర్వేషన్లను ఎ వ్వరూ తొలగించలేరని పునరుద్ఘాటించారు. రిజర్వేషన్లు కొనసాగుతాయని బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు ఇప్పటికే స్పష్టం చేశాయని అన్నారు. ఈ విషయంలో బీజేపీ, ఆరెస్సెస్ పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. ముఖ్యమంత్రి ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపిపై చేసిన ఆరోపణలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

**------- MSL**

**DEADLINE:**

17వ లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ గడువు రాష్ట్రంలో ఈరోజు ముగిసింది. ఉపసంహరణ ప్రక్రియ అనంతరం బరిలో ఉండే అభ్యర్థులను సాయంత్రం ఎన్నికల

సంఘం ప్రకటించనుంది. ఇప్పటికే ఎన్నికల సంఘం నామినేషన్ల స్వీకరణను, పరిశీలనను పూర్తిచేసిన సంగతి తెలిసిందే. 17 లోక్ సభ స్థానాలకు రాష్ట్రంలో మొత్తం 1,488 నామినేషన్లు దాఖలు అయ్యాయి. 625 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. కాగా, కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, మరొక సీనియర్ నేత ఈటెల రాజేందర్, తదితరులు ఈ ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరిక్షించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి దానం నాగేందర్, కడియం కావ్య నామినేషన్లు వేసిన వారిలో ఉన్నారు. ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దిన్ ఓవైసీ హైదరాబాద్ నియోజకవర్గంలో మరోసారి నామినేషన్ వేశారు. ఆయనపై బిజెపి నేత కే. మాధవీలత పోటీ చేస్తున్నారు. మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, సిట్టింగ్ ఎంపి నామా నాగేశ్వరరావు కూడా బిఆర్ఎస్ నుంచి ఎన్నికల బరిలో ఉన్నారు.

**MIDDAY**

**నామినేషన్ అభ్యర్థుల నామినేషన్ ఉపసంహారణ**

పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహారణ ప్రక్రియ ఈరోజుతో ముగిసింది. 4 స్వతంత్ర అభ్యర్థులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి , ఎండీ జీషన్, పచ్చిమట్ల రవీందర్, పిడిశెట్టి రాజు లతో పాటు రాజ్యాధికార పార్టీ అభ్యర్థి ఆరెల్లి సుమలత తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి , కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.

పిటిసి, కరీంనగర్

**GUTTA:**

తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చే రడంతో బిఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఏఐసీసీ ఇంఛార్జ్ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల సమక్షంలో అమిత్ కాంగ్రెస్ పార్టీలో

చేరారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరీ , తదితరులు పాల్గొన్నారు.

**PTC, NLG**

**మాజీ ఎంపి బి.వినోద్ కుమార్**

భారత ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు ఓటు హక్కని, ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మాజీ ఎంపి , బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బి వినోద్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ఆకాశవాణి ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఆత్మ సాక్షికి లోబడి మాత్రమే ఓటు వేయాలని వినోద్ కుమార్ ప్రజలను కోరారు.

పిటిసి, కరీంనగర్

**హనుమకొండ జిల్లా వైద్య అధికారి**

ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ మే 13వ తేదీన జరిగే లోక్ సభ ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య అధికారి డా. సాంబశివరావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద అధికారులు, డాక్టర్లు, సిబ్బందితో కలసి జిల్లా వైద్య , ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.బి. సాంబశివరావు స్వీప్ అవగాహన ర్యాలీని ప్రారంభించారు.

పిటిసి, హనుమకొండ జిల్లా

**JP NADDA:**

తమ పార్టీ దేశాభివృద్ధికి కట్టుబడి వుందని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం లోని బహిరంగ సభలో ప్రసంగిస్తూ నడ్డా... ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో పటిష్టమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. గడిచిన దశాబ్దంలో కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి అందించిన సహకారం గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రానికి కేటాయించిన పన్నుల వాటా మూడు రెట్లు పెరిగిందని చెప్పారు. ఆర్టికల్

370 రద్దు, అయోధ్య రామాలయం నిర్మాణం వంటి చిరకాల ఆకాంక్షలను నెరవేర్చారని ప్రధానమంత్రి నరేంద్రమోదీని ప్రశంసించారు. జాతీయ ప్రయోజనాలను సమర్థించడంలో ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు చేపట్టిందని నడ్డా కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని అవినీతిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతలను ఆయన విమర్శించారు.

**PTC, KMM**

**RESULTS:**

రాష్ట్ర విద్యా శాఖ రేపు 10వ తరగతి ఫలితాలు విడుదల చేస్తారు. ఫలితాలను విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేషం విడుదల చేస్తారు. విద్యార్థులు తమ మార్కుల జాబితాను అధికారిక వెబ్ సైట్స్ bse.telangana.gov.in or bseresults.telangana.gov.in లో తెలుసుకోవచ్చు.

**PN**

**HEAT WAVE:**

రాష్ట్రంలో వచ్చే 24 గంటల్లో అనేక జిల్లాల్లో వడగాల్పులు ఉంటాయని వాతావరణ శాఖ తెలియజేసింది. 20 జిల్లాల్లో వడగాల్పుల తీవ్రత కొనసాగుతోందని చెప్పారు. వచ్చే 2 రోజుల్లో కూడా ఇదే పరిస్థితి ఉంటుంది. కాగా, రాష్ట్రంలో వచ్చే 24 గంటల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షం కురియవచ్చు. ములుగు జిల్లాలో వచ్చే 24 గంటల్లో వడగాల్పులు తీవ్రంగా ఉండోచ్చని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటి తెలిపింది. నిన్న మహబూబ్ నగర్ జిల్లాలో గరిష్టంగా 43.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది.

**PN**

**కామారెడ్డి జిల్లా కలెక్టర్**

ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురికి ప్రాణదానం చేసినట్లవుతుందని, ఆరోగ్యవంతులైన వ్యక్తులు ముందుకు వచ్చి రక్తదానం చేయవలసినదిగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. వైద్య ఆరోగ్య, పశు సంవర్ధక, రెడ్ క్రాస్ సంస్థ సంయుక్త ఆద్వర్యంలో ఈరోజు కామారెడ్డి

కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

పిటిసి, కామారెడ్డి

**SEIZURE:**

హైదరాబాద్ లో నిన్న 20 వేల 652 రూపాయల విలువైన వస్తువులతో పాటు 16 లక్షల 91 వేల రూపాయలను పోలీసులు పట్టుకున్నారు. 43.59 లీటర్ల మద్యం పట్టుకుని ఎక్సైజ్ అధికారులు నలుగురిపై కేసు నమోదు చేశారు. నగదు, తదితర వస్తువులు తీసుకెళ్తున్న వారిపై 5 పిర్యాధులు అందుకున్నారు. కాగా, ఇప్పటి వరకు పోలీసులు, ఎక్సైజ్ అధికారులు 19 కోట్ల 20 లక్షల రూపాయల నగదు, 8 కోట్ల 22 లక్షల రూపాయల విలువైన వస్తువులు, మద్యం పట్టుకున్నారు.

**PN**

**వెంకటేశ్వర ఆలయంలో అహోబిలం పీఠాధిపతి**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవరకోట ఆలయంలో అహోబిలం 46వ పీఠాధిపతి శ్రీ రంగనాథ యతేంద్ర స్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ ఆమెడ శ్రీధర్ , ఆలయ అర్చకులు పూర్ణకుంభం, భాజా భజంత్రీల నడుమ ఘన స్వాగతం పలికారు.

పిటిసి, నిర్మల్

**<u>J.P. NADDA:</u>** BJP national president JP Nadda said his party is committed to the country's development. Speaking at a public meeting at Bhadradri Kothagudem today, Nadda expressed confidence in forming a robust government under the leadership of Prime Minister Narendra Modi. Nadda highlighted the significant contributions made by the Center to Telangana over the past decade including a three-fold increase in share of taxes allocated to State. Praising Prime Minister Modi for fulfilling longstanding aspirations such as construction of the Ram temple in Ayodhya and abrogation of Article 370, Nadda lauded the government's decisive actions in upholding National interests. He criticized alleged corruption in previous BRS government and inefficiencies in current Congress administration, cautioning against religion-based reservations. Promising welfare programs